తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, జనవరి 23, 2026 | సంపుటి-2 సంచిక-34 పేజీలు-10
The Largest Readers Local Digital Daily




## సీఎండీ కి ఒక నిబంధన.. కార్మికులకు ఇంకో నిబంధనా?

- టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్
- ఉద్యోగుల బదిలీ ప్రక్రియపై నిప్పులు చెరిగిన ఐఎన్‌టీయూసీ

5

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

- ప్రాణం కన్నా విలువైంది ఏదీ లేదు
- రామాయం పేటలో బైక్
- ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డివి శ్రీనివాసరావు

5





www.siridaily.com సిరి 3

సర్కారు భూమిలో అక్రమ నిర్మాణాలు!

# ఎస్‌జీ స్నాక్స్ అక్రమ నిర్మాణాలపై అధికారుల ఆరా!





- ఏడాదిగా పట్టించుకోని అధికారగణం
- రాత్రిపూట కంపెనీకి మట్టి తరలింపు
- వివరాలు సేకరించిన ఇంటెలిజెన్స్ అధికారులు
- హైకోర్టును ఆశ్రయించనున్న గ్రామస్తులు

### సీలింగ్ భూమిని అక్రమంగా పట్టాగా మార్పు ?

చిన్నశంకరంపేట మండల పరిధిలోని కామారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ జి స్నాక్స్ కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సీలింగ్ భూమి ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయమై బుధవారం నాడు సిరి తెలుగు దినపత్రికలో సర్కార్ భూమిలో అక్రమ నిర్మాణాలు.. నోటీసులను ధిక్కరించి నిర్మాణాల కొనసాగింపు.. అనే శీర్షికలతో వచ్చిన కథనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై ఇంటెలిజెన్స్ అధికారులు గ్రామ కార్యదర్శి నుండి వివరాలను సేకరించారు. అధికారుల్లో సైతం చర్చ మొదలైంది. తమకు న్యాయం జరిగేలా హైకోర్టును ఆశ్రయించనున్నట్లు గ్రామస్తులు వెల్లడించారు. - రామాయంపేట, (సిరిన్యూస్)

3




GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR, SHANKARAMPET(R) MANDAL

Lr.No.B/301/2025 Dt:15.01.2025

To,
The District Collector,
Medak.

Sir,

Sub: Prajavani – Shanakarmapet-R (M) – Kamaram Village- Sri Poolapally Yadagiri Yadav filed an objection petition on S.G.Snack Food Private Limited situated in Sy No.166 to an extent of Ac.0-3950 Gts as Ceiling Land – Report called for – Submitted – Reg.

Ref: A/o Sri Poolapally Yadagiri R/o Kamaram (V) in Prajavani, Collectorate, Medak Dt:29.11.2024 & 08.01.2025 submitted to the District Collector, Medak.

@@@

I invite kind attention to the references cited, where in Sri Poolapally Yadagiri Yadav S/o Narayana R/o Kamaram (V) of Shanakarampet-R Mandal filed an objection petition to the District Collector, Medak and stated that the S.G.Snack Food Private Limited has purchased the Ceiling Land illegally in Sy No.166 to an extent of Ac.0-3950 Gts vide Sale Deed No 1952/2023, Dt:20.10.2023 from Sri. Reddy Gopal S/o Narsaiah R/o Bhagirthipally (V) of Shanakarampet-R Mandal which is near to Lakkasani Kunta and also made Constructions in the said land which comes under FTL and Buffer Zones situated at Kamaram Village of Shanakarampet-R Mandal.

In this connection, On verification of available Revenue Records of Kamaram Village, i.e., Khasra Pahani for the year 1954-55, the Sy No.166 Total Extent is Ac.8-38 gts and classified as Patta.

The details are as shown below.

| S No | Pahani year | Sy No | Ext (Ac-Gts) | Land Nature | Pattedar | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 1954-55 (khasra) | 166 | 8-38 | Patta | Ramaiah | |
| 2 | 1960-61 | 166 | 8-38 | Patta | Ramaiah | |
| 3 | 1974-75 | 166 | 8-38 | | Venkatramreddy and (02) others | |

Issued Under RTI ACT-2005
Issued Under RTI ACT-2005
17 JAN 2025
TAHASILDAR Shankarampet(R), Mdl Dist. Medak
NAIB THASILDAR Shankarampet (R)



## హామీలు నెరవేర్చలేకనే సిట్ నోటీసులు!

- ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని కేసులు పెట్టినా.. చివరి హామీ నెరవేరే వరకు వదిలిపెట్టం
- సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేదు
- మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ సర్కారే
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు
- మెదక్ లో బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

4




2

## ఆ లారీ ఏమైనట్లు?

- రాత్రికి రాత్రే బియ్యం ఆంధ్రాకి తరలించారా?
- సీఎంఆర్ రైస్ తరలింపుపై విచారణ చేస్తామన్న సివిల్ సప్లై అధికారులు
- యాజమాన్యంతో అధికారులు కుమ్మక్కు?
- డీఎం మాటలు నీటిమూటలేనా?
- ఉన్నతాధికారులు స్పందిస్తారా?



## కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు!

- ఓ నేత పెత్తనంపై గుర్రుగా ఉన్న నాయకులు
- వార్డుల విభజనలో అన్యాయం చేశారని ఆగ్రహంతో నేతలు
- చైర్మన్ కోసం ఆరుగురు.. కౌన్సిలర్ల కోసం ఆరవై మంది పోటీ

2

### అందోల్‌లో మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీలో అయోమయం

# ఆ లారీ ఏమైనట్లు?

- రాత్రికి రాత్రే బియ్యం తరలించారా?
- సీఎంఆర్ రైస్ తరలింపుపై విచారణ చేస్తామన్న సివిల్ సప్లై అధికారులు
- యాజమాన్యంతో అధికారులు కుమ్మక్కు?
- డీఎం మాటలు నీటిమూటలేనా?
- దీనిపై ఉన్నతాధికారులు స్పందిస్తారా?

**కొల్చారం డిసెంబర్22 (సిరి న్యూస్):**

కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలోని అన్నపూర్ణ రైస్ మిల్ నుంచి బుధవారం రాత్రి అక్రమంగా సిఎంఆర్ ధాన్యాన్ని తరలిస్తున్న లారీ నీ సివిల్ సప్లై అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గురువారం ఉదయం చూడగా అన్నపూర్ణ రైస్ మిల్ వద్ద గాని, చిన్న ఘనపూర్ రైస్ మిల్ వద్ద గాని లారీ జాడలేదు. గురువారం ఉదయం విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్న సివిల్ సప్లై అధికారుల ఆచూకీ లేదు. అన్నపూర్ణ రైస్ మిల్ యాజమాన్యంతో అధికారులు కుమ్మక్కై అదే రాత్రి 800 బస్తాల ధాన్యం లారిని ఆంధ్రకు తరలించినట్లు సమాచారం. అక్రమ తరలింపు పై విచారణ చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామన్న డిఎం జగదీష్ మాటలు నీటి మూటలు అయినాయి. దాన్యం ఒకరో తరగతి అక్రమ తరలింపు పై చర్యలు ఏమైనాయని ఆరా తీయగా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ విషయమై అధికారులను సివిల్ సప్లై అధికారి జగదీష్ కు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడానికి కారణ మేంటో వారికి తెలియాలి.






# కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు !

## అందోల్‌లో మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీలో అయోమయం

- ఓ నేత పెత్తనంపై గుర్రుగా ఉన్న నాయకులు
- వార్డుల విభజనలో అన్యాయం చేశారని ఆగ్రహంతో నేతలు
- చైర్మన్ కోసం ఆరుగురు.. కౌన్సిలర్ల కోసం ఆరవై మంది పోటీ

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) మున్సిపల్ ఎన్నికలకు నేడో రేపో నోటిఫికేషన్ విడుదలవుతుందని విస్తృతంగా ప్రచారం జరుగుతున్న సమయంలో ఆందోల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీలో అయోమయం నెలకొంది. పోటీ చేసిన నాయకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో పాటు నాయకుల మధ్య ఆధిపత్య పోరు తారా స్థాయికి చేరింది. శాసనసభ ఎన్నికల అనంతరం పార్టీలో చేరిన ఆందోల్ కు చెందిన వ్యక్తి పెత్తనంతో యువ నాయకులను తొక్కి పెడుతున్నాడని నాయకులు ఆగ్రహంగా ఉన్నారు. సదరు నాయకుడి వ్యవహార శైలి నచ్చక రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో దాడికి ప్రయత్నం జరుగగా ఆ సమావేశం తీవ్ర ఉద్రిక్తత నడుమ ముగిసినట్టు సమాచారం. తాను అనుకున్న వ్యక్తులకే సీట్లు ఇప్పించడానికి సదరు నేత మంత్రి దామోదర రాజానర్సింహా వద్ద రాజకీయం చేసి మమ్మల్ని రాజకీయ సమాధి చేయడానికి కుట్ర చేశాడని బాధితులు ఆ నాయకుడిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అన్ని వార్డుల విభజనలలో జోక్యం చేసుకుని తన ఇష్టానుసారంగా వ్యవహరించి పార్టీని నాశనం చేస్తున్నావంటూ సదరు నేతపై కార్యకర్తలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ ఒక దశలో దాడికి ప్రయత్నించడంతో సదరు నేత ఈ వ్యవహారంతో నాకు సంబంధం లేదు, నేనేం పోటీ చేయను అంటూ సమావేశం నుంచి రుసరుసలాడుతూ వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ విషయం అందోల్ జోగిపేటలో హాట్ టాపిక్ గా మారింది. కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం నిలబడి కష్టపడ్డ కార్యకర్తలను కాదని ఎన్నికల అనంతరం కాంగ్రెస్ లో చేరిన నాయకుడికి ఇంత ప్రాధాన్యత ఇవ్వడంతో సీనియర్ నాయకులు సైతం ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలిసి మంత్రి సైతం గొడవ చేసిన నాయకులపైనే ఆగ్రహం వ్యక్తం చేయడంతో అందరూ ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారని తెలిసింది.

### చైర్మన్‌కు ఆరుగురు.. కౌన్సిలర్లకు 60 మంది...

ఆందోల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక మంత్రికి తలనొప్పిగా మారినట్టు తెలుస్తుంది. ఆరుగురు అభ్యర్థులు చైర్మన్ కోసం పోటీ పడుతుండగా 60 మంది అభ్యర్థులు కౌన్సిలర్ కోసం పోటీ పడుతున్నారు. సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్ సురేందర్ గౌడ్ తో పాటు చిట్టీ బాబు శంకర్, ప్రవీణ్ పోటీకి సిద్ధపడుతుండగా నేనంటే నేనే చైర్మన్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. చైర్మన్ పదవిని ఆశిస్తున్న వీరు మంత్రి ఆశీస్సుల కోసం వేచి చూస్తున్నారు. మున్సిపాలిటీలోని ఇరవై వార్డులలో ఒక్కో వార్డులో ముగ్గురు చొప్పున పోటీ పడుతున్నారు. పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అంటూ గ్రూపులుగా విడిపోయి ఎవరికీవారే ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో ఈ వ్యవహారం మంత్రికి సవాల్ గా మారిందని ఆయన సహచరులు చెప్పుకుంటున్నారు. ఎవరిని కాదన్నా ఎవరికీ అవునన్నా ఆశావాహులు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. టికెట్ రాకపోతే ఇండిపెండెంట్ గా సైతం బరిలోకి దిగేందుకు కొందరు సిద్ధపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో వారందరినీ ఎలా సముదాయించాలో తెలియక ఒక దశలో మంత్రి సైతం చేతులెత్తేసినట్టు చెప్పుకుంటున్నారు. ఇంకోవైపు బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే ఇంటికి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఇప్పటికీ మూడు నాలుగు సార్లు వార్డుల వారీగా రివ్యూ జరిపి రోజువారీ ప్రచారాన్ని పరిశీలిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందంటూ బాకీ కార్డును విడుదల చేసి ప్రతి ఇంటింటికి బాకీ కార్డులను పంపిణీ చేస్తూ ఓటర్లను చైతన్యం చేస్తున్నారు. బీఆర్ఎస్ ఆందోల్ మున్సిపాలిటీ ప్రచారంలో ముందంజలో ఉన్నట్టు కనిపిస్తుంది. ఇంకోవైపు కాంగ్రెస్ నాయకులు ఎటూ తెల్చుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మున్సిపాలిటీని ఎవరు కైవాసం చేసుకుంటారో లేదో వేచి చూడాలి. ఓటర్లు సైతం ఏ పార్టీకి వైపు మొగ్గు చూపుతారో తేలాల్సి ఉంది. కాగా రెండేళ్ళలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సినంత అభివృద్ధి చేయలేదని, పట్టణం అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రతి ఒక్కరిలో వ్యక్తం అవుతుంది. తమ నాయకుడు చివరి నిమిషంలో కుల సంఘాల పెద్దలను, గల్లీ లీడర్లను పిలిచి మాట్లాడుకొని తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తాడనే నమ్మకం కాంగ్రెస్ పార్టీ నేతల్లో మాత్రం ఉంది.




# ఎస్‌జీ స్నాక్స్ అక్రమ నిర్మాణాలపై అధికారుల ఆరా!

## ఇంటెలిజెన్స్ అధికారుల ఆరా

సిరి పత్రికలో వచ్చిన ప్రత్యేక కథనంపై స్పందించిన ఇంటలిజెన్స్ అధికారులు కామారం గ్రామ కార్యదర్శి సుహాసినికి ఫోన్ చేసి ఆరా తీసినటు తెలిసింది. ఈ విషయమై సిరి న్యూస్ విలేకరి గ్రామ కార్యదర్శి సుహాసినీని వివరణ కోరగా ఇంటలిజెన్స్ అధికారులు అడిగిన విషయం వాస్తవమైననీ తెలిపారు. కంపెనీ యాజమాన్యం అక్రమంగా సీలింగ్ భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడు తున్న విషయమై తాను ఇంటెలిజెన్స్ అధికారులకు తెలిపినట్లు ఆమె వెల్లడించారు.



- ఏడాదిగా పట్టించుకోని అధికారగణం
- రాత్రిపూట కంపెనీకి మట్టి తరలింపు
- వివరాలు సేకరించిన ఇంటెలిజెన్స్ అధికారులు
- హైకోర్టును ఆశ్రయించనున్న గ్రామస్తులు

## సీలింగ్ భూమిని అక్రమంగా పట్టాగా మార్పు ?

**రామాయంపేట, జనవరి 22 (సిరిన్యూస్):** చిన్న శంకరంపేట మండల పరిధిలోని కామారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ జి స్నాక్స్ కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సీలింగ్ భూమి ఆక్ర మించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయమై బుధవారం నాడు సిరి తెలుగు దినపత్రికలో సర్కార్ భూమిలో అక్రమ నిర్మాణాలు..నోటీసులను ధిక్కరించి నిర్మాణాల కొనసాగింపు.. అనే శీర్షికలతో వచ్చిన కథనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై ఇంటెలిజెన్స్ అధికారులు గ్రామ కార్యదర్శి నుండి వివరాలను సేకరించారు. అధికారుల్లో సైతం చర్చ మొదలైంది. తమకు న్యాయం జరిగేలా హైకోర్టును ఆశ్రయించనున్నట్లు గ్రామస్తులు వెల్లడిం చారు. పేదలకు ఒక గుంట భూమి ఇవ్వని ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలకు సీలింగ్ భూమిని ఎలా ధారదత్తం చేస్తుందని ప్రశ్నిస్తున్నారు. కోట్ల వ్యాపారం చేసే పారిశ్రామికవేత్తలకు ఒక న్యాయం... పేద ప్రజలకు మరొక న్యాయమా అంటూ వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. పంచాయతీ నోటీసులు బేఖాతరు చేసి కంపెనీ యాజమాన్యం దర్జాగా ఎలా నిర్మాణాలు చేపడుతుందని, కంపెనీకి అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. కామారం గ్రామ పంచాయతీ ఈ ఏడాది సెప్టెంబర్ 20, నవంబర్ 22 తేదీల్లో ఎస్‌జీ స్నాక్స్ కంపెనీకి నోటీసులు జారీ చేసింది. నిర్మాణం ప్రభుత్వ భూమిలో కాదని నిరూపిం చాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నా ఇవేమీ పట్టిం చుకోకుండా రాత్రిపూట మట్టి కొడుతూ యథేచ్ఛగా నిర్మాణం చేపడుతుందని గ్రామస్తులు తెలిపారు. అంతే కాకుండా గత సంవత్సరం డిసెంబర్ 8న కూడా మరోసారి నోటీసు ఇస్తూ ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాలు తక్షణం తొలగించాలని సూచించగా, ఆ సంస్థ మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తుందని ఆ గ్రామ మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి తెలిపారు. తన హయాంలో కంపెనీ చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కలెక్టర్, జేసి, ఆర్డీవోలకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసి అక్రమ నిర్మాణ పనులను ఆపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలనీ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ యజమాన్యం అధికార వ్యవస్థను ప్రసన్నం చేసుకొని ఈ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## సీలింగ్ భూమిని అక్రమంగా పట్టాగా మార్పు...

చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామంలోని సర్వే నంబర్ 166/1, 2లో సీలింగ్ భూమిని ధరణి పోర్టల్ లో పట్టా భూమిగా పొందుపర్చి 2023లో అక్రమంగా ఎస్ జి స్నాక్స్ కంపెనీకి రెవిన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా వెను వెంటనే నాలా కన్వర్షన్ చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కంపెనీ యాజమాన్యం గత సంవత్సరం నుంచి ఈ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై చర్యలు తీసుకో వాలని సంవత్సర కాలంగా గ్రామ కార్యదర్శి, డివిజన్, జిల్లా స్థాయి అధికారులను గ్రామస్తులతో కలిసి ఇప్పటికీ నాలుగు సార్లు దరఖాస్తు చేసినా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు.స్థానిక రెవిన్యూ అధికారులు ఈ భూమి సీలింగ్ భూమిగా పేర్కొంటూ రికార్డులతో జిల్లా కలెక్టర్ కు 2025 జనవరి 16 న రిపోర్టు ఇచ్చారు. అయినప్పటికీ సంవత్సరం గడిచిపోయినా కంపెనీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. పేద రైతులకు ఒక న్యాయం కంపెనీ యజమానులకు ఇంకో న్యాయమా ? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమవద్ద పెండింగులో ఉన్న రిపోర్టు ఆధారంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు కూల్చి వేసి ఆ భూమిని స్వాధీనం చేసుకుని గ్రామ అవసరాల నిమిత్తం గ్రామ పంచాయితీకి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు .లేని పక్షంలో సంబంధిన అధి కారులు వ్యక్తులపై హైకోర్టులో ఆశ్రయిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.






GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR, SHANKARAMPET(R) MANDAL

Lr.No.B/301/2025 Dt:15.01.2025

To,
The District Collector,
Medak.

Sir,

Sub: Prajavani – Shanakarmapet-R (M) – Kamaram Village- Sri Poolapally Yadagiri Yadav filed an objection petition on S.G.Snack Food Private Limited situated in Sy No.166 to an extent of Ac.0-3950 Gts as Ceiling Land – Report called for – Submitted – Reg.

Ref: A/o Sri Poolapally Yadagiri R/o Kamaram (V) in Prajavani, Collectorate, Medak Dt:29.11.2024 & 08.01.2025 submitted to the District Collector, Medak.

@@@

I invite kind attention to the references cited, where in Sri Poolapally Yadagiri Yadav S/o Narayana R/o Kamaram (V) of Shanakarampet-R Mandal filed an objection petition to the District Collector, Medak and stated that the S.G.Snack Food Private Limited has purchased the Ceiling Land illegally in Sy No.166 to an extent of Ac.0-3950 Gts vide Sale Deed No 1952/2023, Dt:20.10.2023 from Sri. Reddy Gopal S/o Narsaiah R/o Bhagirthipally (V) of Shanakarampet-R Mandal which is near to Lakkasani Kunta and also made Constructions in the said land which comes under FTL and Buffer Zones situated at Kamaram Village of Shanakarampet-R Mandal.

In this connection, On verification of available Revenue Records of Kamaram Village, i.e., Khasra Pahani for the year 1954-55, the Sy No.166 Total Extent is Ac.8-38 gts and classified as Patta.

The details are as shown below.

| S No | Pahani year | Sy No | Ext (Ac-Gts) | Land Nature | Pattedar | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 1954-55 (khasra) | 166 | 8-38 | Patta | Ramaiah | |
| 2 | 1960-61 | 166 | 8-38 | Patta | Ramaiah | |
| 3 | 1974-75 | 166 | 8-38 | | Venkatramreddy and (02) others | |

Issued Under RTI ACT-2005
Issued Under RTI ACT-2005
17 JAN 2025
TAHASILDAR



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 4 | 1989-90 | 166 | 2-3950 | Sarkari | Kharij Khata | Land in Sy No.166 an Ext Ac.2-39 gts was declared as Ceiling surplus and same recorded in pahani as KK (Ceiling Register enclosed) |
| | | | 5-3850 | Patta | Venkat laxmi | Rest of land in Sy No.166 Ext Ac. 5-3850 gts is recorded as Patta land |
| 5 | 1997-98 | 166/1 | 0-3950 | Ceiling assigned land | Hanmanthgalla Hanmaiah S/o Nagaiah | Ceiling surplus land assigned to Sri Hanmanthgalla Hanmaiah S/o Nagaiah |
| | | 166/2/A | 1-00 | Ceiling assigned land | Hanmanthgalla Nagaiah S/o Hanmaiah | Ceiling surplus land assigned to Sri Hanmanthgalla Nagaiah S/o Hanmaiah |
| | | 166/2/AA | 1-00 | Ceiling assigned land | Hanmanthgalla Narsaiah S/o Hanmaiah | Ceiling surplus land assigned to Sri Hanmanthgalla Narsaiah S/o Hanmaiah |
| | | 166/AA | 5-3850 | Patta | Bandla Rangamma and others | Rest of land in Sy No.166 Ext Ac.5-3850 gts is patta land |
| 6 | 2011-12 | 166/1A | 0-1975 | patta | Hanmagalla Laxmi Rajamma D/o Hanmaiah | Succession was made in the name of Smt Laxmi Rajamma from her father original assignee late Sri H. Hanmaiah and land nature recorded as patta instead of lavuni patta |
| | | 166A/1/2 | 0-1975 | patta | Hanmagalla Kamalamma D/o Hanmaiah | Sucession was made in the name of Smt Kamalamma from her father original assignee late Sri H. Hanmaiah and land nature recorded as patta instead of lavuni patta |
| | | 166/2/A | 1-00 | patta | Hanmanthgalla Nagaiah S/o Hanmaiah | Ceiling surplus land assigned to Sri Hanmanthgalla Nagaiah S/o Hanmaiah |
| | | 166/2/AA | 1-00 | patta | Hanmanthgalla Narsaiah S/o Hanmaiah | Ceiling surplus land assigned to Sri Hanmanthgalla Narsaiah S/o Hanmaiah |



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 166/AA | 5-3850 | patta | Bandla Rangamma and others | Rest of land in Sy No.166 Ext Ac.5-3850 gts is patta land |
| 7 | 2015-16 | 166/1/A | 0-1975 | patta | Reddy Gopal S/o Narsaiah | Sri Reddy Gopal name reflected in Sy No.166/1/A from Smt H. Laxmi Rajamma without any document and land nature as patta instead of assigned land and continued till Dharani |
| | | 166/A/1/2 | 0-1975 | patta | Reddy Gopal S/o Narsaiah | Sri Reddy Gopal name reflected in Sy No. 166/A/1/2 from Smt H. Kamalamma without any document and land nature as patta instead of assigned land and continued till Dharani |
| 8 | Dharani | 166/A/1/3 | 0-1975 | patta | SG SNACK FOOD PRIVATE LIMITED | SG Snack food Private Ltd purchased assigned land in Sy No. 166/A/1/2 Ext Ac.0-1975 gts from Sri Reddy Gopal in Daharani Vide sale Deed No.1952/2023 Dt :20.102023 |
| | | 166/1/A/1 | 0-1975 | patta | SG SNACK FOOD PRIVATE LIMITED | SG Snack food Private Ltd purchased assigned land in Sy No. 166/1/A Ext Ac.0-1975 gts from Sri Reddy Gopal in Daharani Vide sale Deed No.1952/2023 Dt :20.102023 |

Further, it is submitted that purchaser Sri SG SNACK FOOD PRIVATE LIMITED converted the above land in to Non-Agriculture in Sy No. 166/A/1/2 (Ext Ac 0-1975 gts), Sy No.166/1/A/1(Ext Ac.0-1975 gts) vide the then Tahsildar, Shanakarampet-R Mandal Proceeding No.2300813405, Dt:28.10.2023 Dharani.

It is submitted for favour of kind information and take necessary action in this matter.

Encl:(As stated above)

Yours faithfully
Tahsildar,
Shankarampet-R Mandal.

Issued Under RTI ACT-2005
Issued Under RTI ACT-2005
Copy submitted to the Revenue Divisional Officer, Medak for favour of information.

NAIB THASILDAR
Shankarampet (R)

TAHASILDAR
Shankarampet(R), Mdl
Dist. Medak

# హామీలు నెరవేర్చలేకనే సిట్ నోటీసులు!

- ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని కేసులు పెట్టినా..
- చివరి హామీ నెరవేరే వరకు వదిలిపెట్టం
- సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
- బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్మూలేదు
- రెండేళ్లలోనే కాంగ్రెస్ మంత్రులను నిలదీస్తున్నారు
- మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ సర్కారే
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు
- మెదక్ లో బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ
- హరీష్ రావ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్





**మెదక్ (ప్రతినిధి, సిరి న్యూస్)** ఎన్నికల్లో హామీలు హామీలు అమలు చేయడం చేతకాకనే సీఎం రేవంత్ సిట్ నోటీసులు ఇస్తున్నారు.ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని కేసులు పెట్టినా.. చివరి హామీ నెరవేరే వరకు వదిలిపెట్టబొమని మాజీ మంత్రి , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావ్ హెచ్చరించారు. సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని,బొగ్గు స్కాంపై సమాధానం చెప్పే దమ్ములేదని హరీష్ రావ్ మండిపడ్డారు. గురువారం మెదక్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు సురేందర్ గౌడ్, గోదల జ్యోతి, కాంగ్రెస్ నేతలు బొద్దుల సంతోష్, బొద్దుల నవీన్ లు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ లో చేరారు. వారికి హరీష్ రావ్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సభలో హరీష్ రావ్ మాట్లాడుతూరెండేళ్లలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ సర్కారేనని తెలిపారు. దశాబ్దాల మెదక్ జిల్లా కలను సాకారం చేసి, అభివృద్ధి పథంలో నడిపించింది కేసీఆర్ గారైతే.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్ ను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా మెదక్ జిల్లా గురించి కాంగ్రెస్ పార్టీ ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్ గారు మాట ఇచ్చి, మెదక్ ను జిల్లాగా చేసి చూపించారన్నారు.ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించామన్నారు.కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా.. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే వచ్చాయన్నారు.మెదక్ కు రైలు తెచ్చింది, పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరించింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా?కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చిందని విమర్శించారు. మైనార్టీలకు రూ 4 వేల కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారన్నారు. కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లు వేసేందుకు కు ఇస్తే.. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే చీరలు ఇస్తున్నారన్నారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా?అని ప్రశ్నించారు.కేసీఆర్ ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అవ్వతాతలకు రూ. 50 వేల పెన్షన్ బకాయి పడ్డారని విమర్శించారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 62,500 బాకీ పడ్డారన్నారు. మొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చీరలు పంచుతుంటే మహాలక్ష్మి పైసలు ఎప్పుడు ఇస్తావ్ అని మహిళలు నిలదీశారని,ఇంకో మంత్రి వివేక్ చెన్నూరులో పర్యటిస్తుంటే ఈ రోడ్ ఎట్లుంది? వీధి దీపాలు ఇవ్వమని ప్రజలు తిరగబడ్డారన్నారు.మధిరలో ఉప ముఖ్యమంత్రి భట్టి గారి మీద మహాలక్ష్మి డబ్బులు ఎప్పుడు ఇస్తారని మహిళలు తిరగబడ్డారన్నారు.హైదరాబాదులో తిరుగుతున్న పొన్నం ప్రభాకర్ ను నిలదీశారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు నాపై, కేటీఆర్ గారిపై సిట్ నోటీసులు ఇస్తున్నారని, కేటీఆర్ ఒకవైపు గట్టిగా నిలదీస్తున్నారు మరోవైపు నేనూ నిలదీస్తున్న. సమాధానాలు లేక రేవంత్ సర్కార్ సిట్ నోటీసులు పంపిస్తుందని ఆరోపించారు. ప్రశ్నిస్తున్నందుకు ప్రేమ లేఖలాగా సిట్ నోటీసులు పంపిస్తున్నాడు.. నువ్వు ఎన్ని నోటీ సులు ఇచ్చినా బిడ్డ నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మహాలక్ష్మి ఇచ్చేదాకా అడుగుతాం. రైతు రుణమాఫీ అయ్యేదాకా అడుగుతం. అవ్వాతాతలకు 4000 ఇచ్చేదాకా అడుగుతాం. తులం బంగారం ఇచ్చేదాకా అడుగుతూనే ఉంటామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రియాంబర్స్ మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంటపడుతూనే ఉంటామని హెచ్చరించారు.నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా, నువ్వు ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నిన్ను వదిలిపెట్టబొమన్నారు. మెదక్ లో కాంగ్రెస్ కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనమే రద్దు చేసుకోవడమేనని మన కంటిని మనమే పొడుచుకున్నట్టు అవుతుందన్నారు.రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను రద్దు చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.మెదక్ జిల్లా జిల్లాగానే ఉండాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లోకి వస్తున్నా సావిత్రి సురేందర్ గౌడ్ లను స్వాగతిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని విమర్శించారు. మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఐక్యంగా ఉంటే కాంగ్రెస్ పార్టీ గాలిలో కొట్టుకుపోతుందన్నారు ఎవరికి టికెట్ ఇచ్చిన బేదాభిప్రాయాలూ లేకుండా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జిల్లాలో భారీ వర్షాలకు రోడ్లు పాడైతే రూ 100 కోట్లు అడిగితె సీఎం వచ్చి ఒక్క కోటి ఇచ్చి పోయారన్నారు.సింగూర్ జలాలు లేకపోతె తాగునిటీ ఏడ్డది ఏర్పడే అవకాశం ఉందన్నారు.రేవంత్ ది స్కాముల సర్కార్ అని విమర్శించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ పాలన ఎట్ల ఉందో ఇక్కడి ఎమ్మెల్యే పాలన అట్లనే ఉందని విమర్శించారు. ప్రజల బాగోగులు మరిచిపోయి ఎమ్మెల్యే ఇసుక దందా చేస్తున్నారని ఆరోపించారు. మెదక్ పట్టణానికి రింగ్ రోడ్డు లేదని, ఎమ్మెల్యే చోరువ తీసుకోని రింగ్ రోడ్డు వేయాలని ఆమె డిమాండ్ చేశారు.రూ 80 కోట్లు తెచ్చామని గొప్పలు చెబుతున్నారని కానీ ఇంతవరకు జీవో రాలేదన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ కు పోతే సౌకర్యాలు లేవన్నారు. స్కాములు చేస్తారు.. సిట్ అంటారని,అభివృద్ధి మీద కాంగ్రెస్ కు ద్యాసలేదని విమర్శించారు.ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే మెదక్ ఎమ్మెల్యే నన్నారు. కెసిఆర్ తోనే అభివృద్ధి సాధ్యమనే బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల మెదక్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ ఫారుఖుస్సేన్ మాట్లాడుతూ ర్యాలీ ఉత్సహం చూస్తావుంటే పోలింగ్ డబ్బా లో ఓటు పడేదాకా ఉండాలన్నారు. మెదక్ జిల్లాను ఉంచుకుంటారా.. తీసేసుకుంటారా ఆలోచన చేయండన్నారు.తెలంగాణ లో కేసిఆర్, హరీష్ చేసి పనులను చేరిపేయాలని చూస్తున్నారన్నారు. కెసిఆర్, హరీష్ లు మెదక్ జిల్లా ను చేశారని గుర్తుచేశారు.పరిపాలన సౌలభ్యం కోసం ఆనాడు ఎన్టీఆర్ మండలాలు చేశారన్నారు.మెదక్ లో బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దామన్నారు. మాజీ ఎమ్మెల్సి శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నుంచి బిఆర్ఎస్ లో జాయిన్ అవుతున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పాలనలో హాస్పటల్ లో మందులుదిక్కులేవన్నారు 100 సీట్లతో మెడికల్ కళాశాల ఇస్తే 50సీట్లను రేవంత్ కొడంగల్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. మెదక్ జిల్లా ను తొలగించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.మెదక్ నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీ ల్లో బిఆర్ఎస్ జెండా ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి సాయి బాలాజీ గార్డెన్స్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగపతి, మల్లికార్జున్ గౌడ్, నగేష్ ముదిరాజ్, అశోక్ గౌడ్, మామిళ్ళ ఆంజనేయులు, కృష్ణారెడ్డి, జితేందర్ గౌడ్, జీవన్ రావ్, ఉదయ్, ఫాజిల్,శ్రీకాంత్, ప్రభురెడ్డి పాల్గొన్నారు.











# రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

- ప్రాణం కన్నా విలువైంది ఏదీ లేదు
- రామాయంపేటలో బైక్
- ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డివి శ్రీనివాసరావు







**రామాయంపేట జనవరి 22 సిరి న్యూస్)** ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ ఎస్పీ డివి శ్రీనివాసరావు సూచించారు. రామాయంపేట మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరైవ్, ఎలైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్, ఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వారు వాహనాలు నడుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వినాయక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 1,70,000 మంది చనిపోతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో 7000 మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మానవ తప్పిదం వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నిరోధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఎవరైనా రోడ్డు భద్రత పాటించకుంటే వారి వాహనాల్లో ఎవరు ఎక్కవద్దని తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో సుమారు 450 మంది వరకు రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, మిగతా వారికి కూడా నిబంధనలు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని వారు సూచించారు. మెదక్ డివిజన్ అన్ని రకాల అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెల్లడించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని, గత సంవత్సరం జిల్లాలో 12,000 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా కేసులు నమోదు చేసినట్లు శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైవే అథారిటీ డీజీఎం శాలిని, మెదక్ DTO వెంకటస్వామి, తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్, రామయంపేట ఇన్చార్జి సీఐ రంగా కృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ లింబాద్రి, ఎస్సైలు బాలరాజు , రాజేష్ , సుజన తో పాటు పోలీసు సిబ్బంది, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు . కాగా సమావేశంలో సుమారు 100 ఎలిమెంట్లు ఉచితంగా ఇచ్చిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ను ఎమ్మెల్యే, ఎస్పీ శాలువతో ఘనంగా సన్మానించారు.





# సీఎండీ కి ఒక నిబంధన .. కార్మికులకు ఇంకో నిబంధనా?

- టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్
- ఉద్యోగుల బదిలీ ప్రక్రియపై నిప్పులు చెరిగిన ఐఎన్టీయూసీ

**సంగారెడ్డి, జనవరి 22 (సిరిన్యూస్) :** ఉద్యోగులనే కనీస గౌరవం లేకుండా యాజమాన్యం ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తూ వారిపై విపరీతమైన పనిభారం మోపుతోందని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగల శ్రీధర్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కార్మికుల పట్ల అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా విద్యుత్ శాఖ అధికారికి 31 సమస్యలపై మెమోరాండం సమర్పించారు .అనంతరం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మికుల పట్ల పనిభారం మోపే జాడ్యం యాజమాన్యం మొదలు సెక్షన్ స్థాయి వరకు వచ్చిందని అయన ఆరోపించారు. నీతులు వల్లించే యాజమాన్యం కింది స్థాయి ఉద్యోగుల నియామకాలు చేపట్టకుండా ఉన్నవారితోనే వెట్టి చేయిస్తున్నారని అయన ఆరోపించారు. ఇటీవల చేపట్టిన బస్తీబాట కేవలం ఫోటో షో మాత్రమేనని ఆరోపించారు. సమస్యల పరిష్కారం జరగకపోగా 7 గంటలకే కార్మికులను బస్తీల్లో ఉండమంటే ఎలా అని ప్రశ్నించారు. యాజమాన్యం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుందని అయన అన్నారు. ఇక బదిలీల్లో యాజమాన్యం తీరు వింతగా ఉందని నాలుగేళ్ళుగా పనిచేస్తున్న సీఎండీ రెండేళ్ళకే బదిలీలు ఇస్తా అనడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇక్కడ కార్మికులకు ఒక నిబంధన... సీఎండీకి ఒక నిబంధనా? అని అయన ప్రశ్నించారు. 70 ఏళ్ళ విద్యుత్ శాఖ చరిత్రలో ఎన్నడూ లేని విదంగా యాజమాన్య నిర్ణయాలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని అయన ఆరోపించారు. ప్రస్తుతం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, సంగారెడ్డి నుండే మొదలు పెడదామని అయన అన్నారు. టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి కంది భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు అన్యాయం జరిగితే ప్రభుత్వాన్నైనా ప్రశ్నించాల్సిందేనని పేర్కొన్నారు. యాజమాన్యం నిరంకుశత్వం మూలంగా కింది స్థాయిలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవలిసి వస్తుందని అయన ఆరోపించారు. కొందరు అధికారులైతే ఉద్యోగం నిర్వర్తిస్తున్నపుడు ప్రమాదానికి గురైతే కనీసం మానవత్వ ధోరణి ప్రదర్శించకుండా మా పని చేయాల్సిందే అని వత్తిడి తెస్తుండటం సిగ్గుచేటన్నారు. నిబంధనలు తిలోదలకాలిచ్చి కార్మికులను కష్టాలపాలు చేసే ఏ అధికారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన 327 కార్మికులకు కష్టమొస్తే వాళ్ళ పక్షానే నిలుస్తుందన్నారు. పల్లెబాట అంటూ ప్రజలకు ప్రయోజనం లేని కార్యక్రమం కేవలం అధికారులకు మెప్పు కోసమే తప్ప అది ప్రజలకు ప్రయోజనం లేని కార్యక్రమం అన్నారు. పల్లెబాట పేరు ఉదయం నుండి రాత్రి వరకు కట్టు బానిసల్లా పనిచేయిస్తున్నారని అయన ఆరోపించారు. ఐఎన్టియూసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ అధికారులు కార్మికులు కలిసి పనిచేస్తేనే సంస్థ మనుగడని ఆలా కాకుండా కేవలం కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేస్తూ అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి సర్కిల్ 327 అధ్యక్షులు శ్రీకర్ రెడ్డి నాయకులూ ఈశ్వరప్ప,శ్రీనివాస్ తో పటు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చి వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.





# బొడ్మట్ పల్లి లో గోమాతకు అంతక్రియలు



**టేక్మాల్ జనవరి22 (సిరి న్యూస్):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామంలో గురువారం గోమాతకు అంతక్రియాలు నిర్వహించారు. బొడ్మట్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాస్వామి ఆలయం ఉంది. భక్తుల కొరికలు నేరవేరితే కొడేలను. ఆవులను వీరభద్రుని పేరిట ఆలయానికి విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకోవటం ఇక్కడి వారి అనవాయితి. ఆలయానికి విడిచిన ఆవుల్లో ఒకటి లేక దూడకు జన్మనిచ్చింది. కాగా ఆ లేగ దూడ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆలయ కమిట చైర్మెన్ బన్వరాజ్ ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించుకుంటు గ్రామంలోని వీరులగుండా వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. హిందూ సంప్రదాయంలో అంత్యక్రియలకు ఎంతో పవిత్రత ఉంది. అనారోగ్యం, ఇతర కారణాల వల్ల అయినవారు కాలం చేస్తే వారిని సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరుస్తాం. గోమాతను సాగనంపారు. గోవును దేవతగా పూజించే సంస్కృతి మన అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయత్ సంఘం అధ్యక్షులు వినోద్ పాటిల్, గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గోపాల్, ఉప సర్పంచ్ మధవి నాగభూషణం. వార్డు మెంబర్లు శ్రీశైలం, లక్ష్మీ, రవిశంకర్. లీగాయత్సంఘం సభ్యులు ఈశ్వరప్ప, శ్రీశైలం, శివమాల దీక్ష వరులు రాజు, గణేష్, గ్రామస్తులు రాములు, సంగయ్యలతో పాటు తదితరులున్నారు.



# విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దు

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**మనోహరాబాద్, జనవరి 22. సిరి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇన్కమ్, బర్తు, క్యాస్ట్ సర్టిఫికెట్ల మంజూరులో అధికారులు ఇబ్బందులు కలిగించరాదని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రమైన మనోహరాబాద్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఒక్క స్కూలును సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాఠశాలకే వచ్చి పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు అవసరమయ్యే క్యాస్ట్, ఇన్కమ్, బర్త్ సర్టిఫికెట్లను మంజూరు చేయడానికి అన్ని వివరాలు సేకరించి ఇప్పిస్తారని ఆర్డిఓ తెలిపారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఆర్డీవో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అభివృద్ధిలోకి రావాలని ఆయన సూచించారు. ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని ఆయన సూచించారు. ఆర్డీవో వెంట తాసిల్దారు ఆంజనేయులు, ఆర్ ఐ దీక్షిత్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలపై
# విచారణకు కలెక్టర్ ఆదేశం



**రామాయంపేట జనవరి 22 సిరి న్యూస్) :** రామాయంపేట మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం పై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. ఈ ఆరోపణలపై నిజానిజాలు తేల్చేందుకు జిల్లా ఆడిట్ ఆఫీసర్ ను విచారణ అధికారిగా కలెక్టర్ రాహుల్ రాజు నియమించారు.గత రెండు సంవత్సరములు గా మున్సిపాలిటీకి సంబంధించిన పనుల ఖర్చుల వివరాలు ఆర్థిక లావాదేవీలు వాటిపై జిల్లా ఆడిట్ అధికారి ద్వారా వాస్తవ, అవాస్త వాలకు అనుగుణంగా పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించవలసిందిగా ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టు
# కుటుంబానికి ఆర్థిక సాయం



**రామాయంపేట జనవరి 22 (సిరి న్యూస్) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ జర్నలిస్టు "కమ్మరీ వెంకట రాములు" ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆయనకు ఆర్థిక సహాయం అందించడానికి లీలా గ్రూపు చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ముందుకు వచ్చారు. బుధవారం నాడు ఆయన రాష్ట్ర టీయూడబ్ల్యూజే iju రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి . జి.శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో రాములు ఇంటికి వెళ్లి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టియుడబ్ల్యూజే కోశాధికారి ఊడేం దేవరాజు,రామాయంపేట ప్రెస్క్లబ్ ప్రధాన కార్యదర్శి రాము, సభ్యులు బల్ల యాదగిరి, గజ్జల రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ గురు పీఠంలో గురువారం ప్రత్యేక పూజలు

- శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు



**శివంపేట. జనవరి 22 ( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ గురు పీఠం దేవాలయంలో శ్రీ సాయిబాబా, శ్రీ దత్తాత్రేయ స్వామివార్లకు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, నిర్వహించిన అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, సికిందల్లాపూర్ గ్రామ సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ రాజు, గొల్ల బిక్షపతి, దేవాలయ సేవకులు కొంతన్ పల్లి సత్యనారాయణ, శ్రీకాంత్,భక్తులు, గ్రామస్తులు,పెద్ద సంఖ్యల్లో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.



# ఆపత్కాలంలో అపన్నాహస్తం

- **అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి మిత్రునికి అండగా నిలిచిన మిత్రబృందం**

**మెదక్ జనవరి 22(సిరిన్యూస్)** మెదక్ పట్టణానికి చెందిన సాయిబాబా దేవాలయం పూజారిగా చాలా కాలం సేవలు అందించిన చందు అనే పంతులు రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోయి.. తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడు. పురోహితం కూడా చేయలేక ఆర్థికంగా చాలా క్లిష్ట పరిస్థితులతో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితునికి తనతో కలిసి చదువుకున్న మిత్రులు అండగా నిలిచారు.స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అన్న చందంగా చందు పూజారి పరిస్థితి తెలుసుకున్న తన చిన్ననాటి మిత్ర బృందం ఆధ్వర్యంలో నడుస్తున్న వెస్లీ చారిటీ నుండి 30 వేల రూపాయలతోపాటు దాదాపు 20వేల నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. చందు పూజారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు చాలా కష్టంగా ఉన్నాయి కాబట్టి ఎవరైనా సాయిబాబా భక్త బృందం కానీ ఇంకా ఎవరైనా దాతలు కానీ ముందుకు వచ్చి చందు పూజారికి అండగా ఉండాలని వెస్లీ చారిటీ సభ్యులు తెలిపారు. ఈ సహాయంలో ప్రత్యేకతను చాటుకున్న దుబాయ్ లో నివసిస్తున్న మిత్రుడు ఫజల్, మరియు సులేమాన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు చంద్రశేఖర్, ఆనంద్, చరణ్, నర్సింలు, మధు, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- **ఆధార్ కేంద్రం ఏర్పాటుతో తీరనున్న ఇబ్బందులు**
- **ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ కృష్ణ**



**కౌడిపల్లి జనవరి 22 (సిరి న్యూస్) :** ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుతో ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం ఆధార్ నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ జీ కృష్ణ ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న మండల మోడల్ (పాత) ఇందిరమ్మ ఇంటిని ఆధార్ నమోదు కేంద్రానికి అధికారులు కేటాయించారు. దీంతో తహసీల్దార్ జి, కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రంతో మండల ప్రజల ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్, ఆధార్ సెంటర్ నిర్వాహకులు సంధ్యగల్ల కృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాడకు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా చేస్తాం



- **కాళ్లకల్ సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్**

**మనోహరాబాద్, జనవరి 22. సిరి న్యూస్) :** ప్రతి వాడకు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందించడమే తమ లక్ష్యమని కాళ్ళకల్ సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్ తెలిపారు.కాళ్లకల్ గ్రామం వివేకానంద పాఠశాల ముందు వాడల్లో గతం నుండి మిషన్ భగీరథ పైప్లైన్ లేక ఈ ప్రాంత వాసులకు మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావడం లేదు. ఈ వాడ ప్రజల కోరిక మేరకు గురువారం మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే తమ లక్ష్యం అన్నారు. తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులను తొలగిస్తామన్నారు. సాధ్యమైనంతవరకు గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల ఇబ్బందులను తొలగించడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ ముదిరాజ్, ఏ డబ్ల్యూ ఈ దివ్య, పంచాయతీ అధికారులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ
- మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి



**మనోహరాబాద్, జనవరి 22. సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అండగా ఉండి వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ముప్పిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో చదువు విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అనేక సంస్కరణలు చేపడుతుందని తెలిపారు. ఇందుకోసం తన వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉండి వారి అభివృద్ధికి తోడ్పాటు ఇస్తానని సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సింహ, మాజీ సర్పంచ్ నరాల ప్రభావతి డాక్టర్ పెంటయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**వెల్దుర్తి,జనవరి 22,(సిరి న్యూస్) :**వెల్దుర్తి మండలం ఎల్కపల్లి నూతన గ్రామపంచాయతీ ఏర్పడి కొద్ది రోజుల్లోనే నూతన పాలకవర్గం అలాగే నూతన గ్రామపంచాయతీ భవనా నిర్మాణ భూమి పూజా శంకుస్థాపన జరగడం ఎంతో ఆనందకరమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణానికి గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి, అలాగే గ్రామ సర్పంచ్ పావని శివలింగం, గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాకు ఎంతో సంతోషంగా ఉందని గతంలో మేము ఎంపీపీ గా ఉన్నప్పుడే ఈ ఎల్కపల్లి గ్రామపంచాయతీ గా ప్రపోజల్ పంపించడం జరిగిందని ఈరోజు ఇదే పంచాయతీకి, కొత్తగా ఎన్నుకున్న సర్పంచ్ పావని శివలింగం ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి నూతనంగా ఏర్పడుతున్న గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేయడం జరిగిం దని తెలిపారు. ఉపసర్పంచ్, నాయకులు నరేందర్ రెడ్డి, రామకృష్ణ, నంబూద్రి, కృష్ణగౌడ్, మల్లేశం, కృష్ణ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేత




**తూప్రాన్ జనవరి 22 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 33 మందికి ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు పనులు ప్రజలకు అందుతున్న పథకాల వివరాలు తెలుపుతూ ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డ్స్ పింఛన్లు గ్యాస్ సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు కళ్యాణ లక్ష్మి ప్రజలకు చేరుతున్న పథకాలతోనే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో భారీ మెజార్టీ సర్పంచులను గెలిపించుకున్నాం అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా గెలిపించుకుంటామని దిమా వ్యక్తం చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి వైస్ చైర్మన్ నందల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కొండల్ రెడ్డి ఉమర్ నాగేష్ శ్రీనివాస్ యాదవ్ సిద్దా గౌడ్ సత్యనారాయణ రవీందర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురభి కుమార్ గౌడ్



**గుమ్మడిదల రూరల్, జనవరి 22 సిరి న్యూస్) :** బొంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురభి కుమార్ గౌడ్ తమ అనుచరులతో కలిసి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురభి కుమార్ గౌడ్ తమ అనుచరులతో కలిసి గుమ్మడిదల మున్సిపల్ ఇంచార్జ్ పట్నం మాణిక్యం కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో సురభి కుమార్ గౌడ్ కు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ గుమ్మడిదల మండలం అభివృద్ధిలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు ప్రజల్లో విశ్వసాని పెంచాయని కీలక నాయకులు పార్టీపై నమ్మకం ఉంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిక కావడం పార్టీ బలోపేతానికి దారితీస్తుందని గుమ్మడిదల మండలం అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యాయని భవిష్యత్తులో ప్రాంతం అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ గోపాల్ మురళి వెంకటేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పగటిపూట దొంగతనానికి యువకుడు అరెస్ట్




**జహీరాబాద్ జనవరి 22 (సిరి న్యూస్) :** పట్టణ పురపాలక సంఘ పరిధిలో 65 నంబర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న చెడు అలవాట్లకు అలవాటపడి గురువారం అల్గోల్ ఎక్స్ రోడ్ వద్ద పట్రోలింగ్ చేస్తున్న పోలీసులు మహ్మద్ ఇర్ఫాన్ పటాన్ ను పట్టుకున్నారు. అతడు పగటిపూట తాళాలు విరగగొట్టి ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. రామ్ నగర్ లో రెండు. నాగుల కట్ట లో ఒకటి. దొంగతనం చేసినట్టు అతడు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి 7 తులల బంగారం (రూ.11 లక్షల విలువ) స్వాధీనం స్వాధీనం చేసుకొని. కేసు నమోదు చేసి అతన్ని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ సైదా నాయక్, టౌన్ సిఐ శివలింగం, ఎస్సై వినయ్ కుమార్‌లను అభినందించారు.

## బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

- **25 వరకు దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపాల్ స్రవంతి**
- **ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష**

**పటాన్ చెరు, జనవరి 22 (సిరి న్యూస్) :** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ ఏడాదికి సీట్లు భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు జనవరి, 25 వరకు గడువు పొడిగించారు. బీసీ గురుకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ గురుకుల మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల అల్లాదుర్గ్, ఐనోల్ ప్రిన్సిపాల్ బి.స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి కూడా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. అర్హత పరీక్ష ఆధారంగా విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని అన్నారు. కావున అర్హత కలిగిన బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్య పౌష్టికాహారం, యూనిఫామ్, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా అందించనున్నమని కావున



అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 25వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్రవంతి కోరారు..

## తుర్కల్ ఖానాపూర్‌లో వాయు కాలుష్యం

- **గ్రామస్తులు కార్యదర్శితో కలిసి పరిశ్రమలలో వినతి పత్రం అందజేత**



**హత్నూర, జనవరి 22,(సిరి న్యూస్) :** ఉదయం రోజు వాయు కాలుష్యం వల్ల ఊపిరి పీల్చడం ఇబ్బంది గా ఉంది, ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తుర్కల్ ఖానాపూర్ గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శితో కలిసి ముచ్చర్ల , మల్కాపూర్ గ్రామాల శివారులో ఉన్న సువర్ణ దుర్గ , ఈ ఎం ఎన్ ఏ ఆర్ పరిశ్రమ లలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో వివరిస్తూ 30 డిసెంబర్ 2025 నుంచి,మరి అంతకు ముందు నుండి ఉదయం 4. 30 నుండి వాయు కాలుష్యం వల్ల నిద్ర లేచి నపట్టి నుండి ఊపిరి పీల్చడం లో,దగ్గు , దమ్మ లాంటి లక్షణాలూ కనిపించడం జరుగుతుందని,చిన్న పిల్లలకు కూడా ఇలాంటివి లక్షణాలూ ఎక్కువ గా కనిపించడం వల్ల స్థానిక ప్రజలు బయ బ్రాంతులకు గురి అవుతున్నారని ,కావున దీనికి గల కారణాలు తెలుపగల రని , వాయు కాలుష్యం వల్ల ప్రాణాలు కాపాడాలని వినతి పత్రంలో వివరించారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని కోరారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

- **ఎంఎన్ఆర్ వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి**

**గుమ్మడిదల రూరల్, జనవరి 22 (సిరి న్యూస్) :** అనారోగ్యంతో మృతి చెందిన తుడుం నరసయ్య కుటుంబానికి మూడు చింతల నరేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోనీ ఎస్సీ కాలనీలో మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా





విధులు నిర్వహిస్తున్న తుడుం రాజమ్మ భర్త తుడుం నరసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న ఎంఎన్ఆర్ వ్యవస్థాపకులు ప్రజాసేవకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచి నేను ఉన్నానని ధైర్యం ఇచ్చి ఓదార్చారు.. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇందెల సురేందర్ రెడ్డి మండలి తులసిదాస్ నాయకులు ఆకుల ఆంజనేయులు రామా గౌడ్ తుడుం శీను రవీందర్ రెడ్డి రాజిరెడ్డి కర్ణాకర్ సంతోష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి హరీష్ అజార్ అశోక్ యాదగిరి మహమ్మద్ నర్సింలు రమేష్ దప్పు శీను సుధాకర్ సురేష్ సాయి లింగం తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధోన్మాదాన్ని
# ఐక్యంగా ప్రతిఘటించాలి




- చమురు నిక్షేపాల కోసం ప్రపంచ దేశాలపై దాడులు చేస్తున్నారు
- మధురో అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రజాసంఘాలు నేతలు

**మెదక్ (ప్రతినిధి, సిరి న్యూస్)** అమెరికా యుద్ధోన్మాదాన్ని వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోను జనవరి 3న అక్రమంగా అమెరికా నిర్బంధించిన చర్యలను ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించింది.సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు మెదక్ లోని కేవల్ కిషన్ భవన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు కొండల్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం మాట్లాడుతూ లు అమెరికా ఆర్థిక దోపిడి పై ప్రపంచ దేశాలన్ని ఖండిస్తున్నాయన్నారు. భారత ప్రభుత్వం కూడా అమెరికా దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలోని ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాలు వెనిజులా, ఇరాన్, గ్రీన్ లాండ్ లకు సంఘీభావంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆయిల్ నిక్షేపాలపై తన పట్టు సాధించేందుకు అమెరికా నిత్యం ప్రపంచంలోని ఏదో ఒక దేశం పై యుద్ధం చేస్తూ ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తుందని కొండల్ రెడ్డి, మల్లేశం విమర్శించారు. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుండి పచ్చి నియంతలా వ్యవహరిస్తూ టారిఫ్ ఫండ్ పేరుతో అనేక దేశాలను బెదిరిస్తున్నదని విమర్శించారు. జనవరి 3వ తేదీన వెనిజులా దేశంలోని పలు ప్రాంతాలలో దాడులు జరిపి, ఆ దేశ అధ్యక్షుడు మధురోను, అతని భార్యను అక్రమంగా ఎత్తుకెళ్లి అమెరికాలో నిర్బంధించారన్నారు.వెనిజులా దేశానికి ఉపాధ్యక్షుడు పాలన బాధ్యతలు కొనసాగిస్తుంటే, నేనే వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిని అని ప్రకటించడం చూస్తేనే ట్రంప్ ఎంత నియంతనో అర్థం అవుతుందని అన్నారు. అప్పటినుండి ఆ దేశంలో ప్రజలు ధరలు పెరిగి ఆకలితో అలమటిస్తూ బిక్కుబిక్కుమని గడుపుతున్నారన్నారు. వెనిజులా పరిణామాలు మరువక ముందే ఇరాన్ పై యుద్ధానికి, గ్రీన్ ల్యాండ్ అక్రమాలకు బలవంతంగా సిద్ధం అయ్యారని తీవ్రంగా విమర్శించారు. అమెరికా నియంతృత్వాన్ని, యుద్ధ కాంక్షను యూరోపియన్ దేశాలు ఖండించిన తర్వాతనే, అమెరికా తాత్కాలికంగా వెనక్కి తగ్గిందన్నారు. అమెరికా యూరోపియన్ దేశాలపై 10శాతం టారిఫ్ లు పెంచుతామని ప్రకటిస్తే, యూరోపియన్ దేశాలు 108 శాతం టారిఫ్ లు పెంచుతామని హెచ్చరికలు చేయడంతో అమెరికా వెనక్కి తగ్గిందన్నారు. ఇన్ని ప్రపంచ దేశాలు ఖండించిన, భారత్ ఖండించకపోవడం మోడీ ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికే ప్రపంచంలో అనేక దేశాలు యుద్ధాలు చేసుకున్న సందర్భంలో శాంతి చర్చల ద్వారానే పరిష్కారం అయ్యాయని రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వక్తలు గుర్తు చేశారు. ప్రపంచంలో వివిధ దేశాలకు మధ్య వచ్చే వివాదాలు చర్చల ద్వారా పరిష్కారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరంకల మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్, సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ, సిఐటియు టౌన్ నాయకులూ సంతోష్, యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, గోపాల్ రమేష్ శ్రీనివాస్, టిపిటిఎఫ్ ప్రెసిడెంట్ యాదగిరి, పిడిఎఫ్ జిల్లా నాయకులు హృదయ రంజన్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు ఎస్.కె అమ్మద్, సిటిజన్ ఫోరం నాయకులు బాలేశ్వర్, దామోదర్, టి పి టి ఎఫ్ నాయకులు ఎండి నజీరుద్దీన్, నాగరాజు, యాదగిరి, యుటిఎఫ్ నాయకులు భీమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్
# సంస్థ సేవలు అభినందనీయం

- స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పెన్నులు పంపిణీ



**శివంపేట్ జనవరి 22( సిరి న్యూస్) :** మెదక్ జిల్లా, శివాంపేట మండలం, లచ్చిరెడ్డిగూడెం రెవెన్యూ పరిధిలోని శివయ్యగూడెం తండా, ఎం.పి.పి.ఎస్ పాఠశాల లో ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలోసామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్ )కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాశ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులుగా రామ్‌కుమార్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) జవ్వాజీ మనోహర్ (హెడ్ - హెచ్ఆర్),సైట్ హెచ్ఆర్ జి. రాజేంద్ర పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ గ్రామ సర్పంచ్ఏ ఉమా దేవి శ్రీనివాస్ రెడ్డి & ఉప సర్పంచ్ మాణిక్యం రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## మల్కాపూర్ గ్రామంలో
# రాజస్థాన్ బృందం పర్యటన





**తూప్రాన్ జనవరి 22 సిరి న్యూస్)** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామాన్ని గురువారం రోజు రాజస్థాన్ రాష్టానికి చెందిన స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ డైరెక్టర్ మురళి లాల్ శర్మ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ కమల్ లు సందర్శించారు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ రాక్ గారెన్ అంగన్వాడి, ఇంకుడు గుంతలను పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీలో పలు రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు పంచాయతీ సిబ్బంది వేతనాలు ప్రతిరోజు నిర్వహించే పని కార్యక్రమాలపై ఆరా తీశారు అలాగే ఇంకుడు గుంతల పనితీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు గ్రామానికి విచ్చేసిన అధికారులను సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ శాలువాలతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో స్టేట్ అధికారి టివిఎం సూర్య సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఏపీవో సంతోష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగరాజు టెక్నికల్ అసిస్టెంట్ లు సురేష్ సత్యం ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో
# పట్టుబడిన వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష

**కౌడిపల్లి జనవరి 22 ( సిరి న్యూస్)** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష 2 వేల జరిమానా విధించిన నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి వివరాలు ఇలా కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి ఈనెల 20 వ తేదీన వాహన తనిఖీలు చేపడుతుండగా తాగి బైక్ నడుపుతూ పట్టుపడిన ఓ వ్యక్తిని గురువారం నర్సాపూర్ సెకండ్ క్లాసు న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టగా నర్సాపూర్ కోర్ట్ సెకండ్ క్లాసు న్యాయమూర్తి ఆ వ్యక్తి కి 5 రోజుల జైలు శిక్ష 2 వేల రూ జరిమానా విధించడం జరిగింది అనంతరం వ్యక్తిని సంగారెడ్డిలోని కంది జైలుకు తరలించారు.

## తూప్రాన్ పోలీస్ రోడ్డు భద్రత
# నియమాలు పాటించాలి




**తూప్రాన్ జనవరి 22 సిరి న్యూస్)** తుప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రోజు తూప్రాన్ పట్టణంలో ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ పట్టణంలోని డైలీ మార్కెట్ ప్రాంతంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కూరగాయలకు సంబంధించిన వారు తగిన జాగ్రత్తలు తీసుకొని వారి యొక్క సరకులను రవాణా చేసుకోవడం విషయం గురించి మాట్లాడడం జరిగింది మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని బైకులు నడిపేవారు కంపల్సరీ హెల్మెట్లు ధరించి బైకులు నడపాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా జాగ్రత్త పడాలని కారు డ్రైవ్ చేసేవారు సీట్ బెల్టు ధరించి కారును నడపాలని ఏమాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపిన మనమైనా ప్రమాదాల బారిన పడవచ్చు లేదా ఎదుటివారినైనా ప్రమాదాలకు గురి చేయవచ్చు అందుకని వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా నడపాలని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు కార్యక్రమంలో ఎస్ఐ 2 జ్యోతి వాణి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బాకీ కార్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు




**జహీరాబాద్ జనవరి 22 (సిరి న్యూస్)**:పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలోకాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎన్నికల ఇంచార్జీ దేవీ ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం ముఖ్య నాయకులు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ. గడిచిన బీఆర్ఎస్ పాలన కాలంలో జహీరాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని , అభివృద్ధి అనేది ఒక రోజు జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి వార్డులో సగటున రూ.కోట్ల వరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని విమర్శించారు . “ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు” అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయంప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధాలకు అంబాసిడర్గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండిపడ్డారు.రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అబద్ధపు హామీలతోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ వెళ్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, నోటికి మొక్కాలి అన్న స్థాయికి వెళ్లిందన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులు’ పంపిణీ చేస్తామని ప్రకటించారు . ఈ ఎన్నికల్లో 37 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.26 నెలల్లో అభివృద్ధి లేకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పై విమర్శలేరేవంత్ మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని తల్లి దండ్రులు అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పట్టణంపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఆర్ సుభాష్ ,గడ్డం జనార్ధన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, వెంకట్ ,విశ్వేశ్వర్, బరూర్ దత్తాత్రి, వెంకట్ సాగర్, నసీర్,ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు....




# పాడి పశువులకు చికిత్స





**హత్నూర, జనవరి 22 (సిరి న్యూస్)**:హత్నూర మండల పరిధిలోని బొక్కల గూడెం లో పశుగణాభివృద్ధి సంస్థ ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు గర్భకోష చికిత్సలు , లేగ దూడలకు నట్టల నివారణ మందులు గురువారం ఇవ్వడం జరిగింది. డాక్టర్ హేమలత పాడి రైతులకు పశువు ఈనిన మూడు మాసాలకు తప్పకుండా మళ్లీ ఎద సూది వేసుకోవాలి ఇలాగైతే కడుపులో దూడ పెరగాలి కాళ్ళ కింద దూడ ఉండాలి రైతుకు పాలు ఇయ్యాలి ఈ విధంగా పాడి రైతులు డాక్టర్ సలహా మేరకు పాటించినట్లయితే ఒక ఎకరా భూమిలో పంట విలువతో సమానమని , దూడ పుట్టిన పది రోజులకు ఒకసారి నట్టల మందు వేసుకోవాలి అటు తరువాత నెలకు ఒకసారి క్రమం తప్పకుండా ఐదు మాసాలు వేసుకున్నట్లయితే దూడల మరణాలు 70% తగ్గించినట్టు అవుతదని, రైతుకు పాల నుంచి ఆదాయం ఎంత ముఖ్యమో దానికి పుట్టిన లేక దూడ కూడా అంతే ముఖ్యమని ఆదాయమే అని నేటి దూడలే రేపటి పాడి పశువులు అవుతాయని గోపాల మిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవాలని అన్నారు. గుండ్ల మాచ్ నూర్ గ్రామ సర్పంచ్ శ్రీహరి మాట్లాడుతూ మా గ్రామంలో పాడిపశువులు చాలా ఉన్నాయి కాబట్టి రెండు మాసాలలో గుండ్ల మాచ్ నూర్ ఒక ట్రివిస్, బొక్కల గూడెం కు ఒక ట్రివిస్ గ్రామపంచాయతీలో తీర్మానం చేసి తప్పకుండా ఏర్పాటు చేస్తానని పాడి రైతులకు జరిగినటువంటి ఉచిత పశు వైద్య శిబిరంలో అన్నారు. డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గోవుసేవయే గోమాత సేవగా భావించాలని రైతులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ చెనగళ్ల అర్జునయ్య సిబ్బంది మధుసూదన్, వి యల్ ఓ బి సుధాకర్, జి నాగేష్, పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శక్తి భవనానికి కూల్ వాటర్ ఫిల్టర్ బహూకరణ

- మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్



**గుమ్మడిదల, జనవరి 22 (సిరి న్యూస్)** :మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుమ్మడిదల శ్రీ శక్తి భవనంలో మహిళల సౌకర్యార్థం వాటర్ కూలర్ ఏర్పాటు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి శ్రీ శక్తి భవనానికి మహిళలకు వారికి ఉపయోగపడే విధంగా ఈ కూల్ వాటర్ కూలర్ను అందజేశారు. తన తల్లి చెన్నంశెట్టి నాగలక్ష్మి జ్ఞాపకార్థం అందజేసినట్లు తెలిపారు. వచ్చేది ఎండాకాలం కాబట్టి అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని శ్రీ శక్తి భవనానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సమక్షంలో బీజేపీలో భారీ చేరికలు



**జిన్నారం 22 జనవరి (సిరి న్యూస్)** : గడ్డపోతారం మున్సిపల్ బిజెపిలో భారీ చేరికలు కాజిపల్లి గ్రామం నుండి సీనియర్ నాయకులు జితేందర్ కాంగ్రెస్ పార్టీ నుండి సంగు సరిత వారి ఆధ్వర్యంలో భారీ చేరికలు ఎమ్మెల్సీ అంజి రెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి సమక్షంలో జితేందర్ సంగు సరిత కి బీజేపీ కండువా వేసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర బీజేవైఎం గడ్డపోతారం మున్సిపల్ ఇంచార్జ్ మహేందర్ గడ్డపోతారం కన్వీనర్ మద్దూరి రాజు జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు అందూర్ నరసింగరావు జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి నాయకులు రమణ సింగ్ మాణిక్యం అశోక్ కుమార్ కొండరాజు ఆకుల రాము వెంకటేష్ నరసింహ భాను కిరణ్ కాజిపల్లి బిజెపి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## అండర్ 16 సబ్ జూనియర్
# వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

**గుమ్మడిదల, జనవరి 22 ( సిరి న్యూస్)** : తెలంగాణ అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలకు అండర్ 16 విభాగం నుండి ఉమ్మడి మెదక్ జిల్లా నుండి బాలుర బాలికల టీమును ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి, ఆర్ వెంకటేశ్వర్లు, పాల సాయిరాం, ప్రధాన కార్యదర్శులు కే రవీందర్, ఏ కృష్ణ, కే రవీందర్ రెడ్డిలు ప్రకటనలో తెలిపారు. తెలంగాణ 8వ అంతర్ జిల్లా వాలీబాల్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 16 బాలుర, బాలికల టీంను ఈనెల 25న సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం క్రీడా మైదానంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు 01 జనవరి 2010 తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. పాల్గొనవలసిన క్రీడాకారులు జన్మ ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, టెన్త్ మెమో, బోనో ఫైట్స్ ఒక సెట్ జిరాక్స్ తో ఉదయం 9 గంటలకు క్రీడా మైదానంలో హాజరు కావలసిందిగా సూచించారు.9849109338, 9603431003, 8008384850 తగు సమాచారం కోసం పైన పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.